జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు








పబ్లిష్ TG/AP , మంగళవారం 23 డిసెంబర్ 2025 సంపుటి 01 ,సంచిక 207, పేజీలు 04.


# గ్రామ పాలనకు దిశానిర్దేశం: ప్రజా ప్రతినిధుల చేతిలో 'కరదీపిక' – పాలనలో కొత్త అధ్యాయం ప్రారంభం

## గ్రామ సర్పంచ్ నుంచి వార్డు సభ్యుడి వరకు బాధ్యతలు స్పష్టతతో వివరించిన 292 పేజీల మార్గదర్శిని





సందేశం టైమ్స్ - ప్రత్యేక కథనం , గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధుల విధులు, బాధ్యతలు, అధికారాలు, పరిమితులను సమగ్రంగా వివరించే **'గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధుల కరదీపిక'**ను ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఆవిష్కరించడం రాష్ట్ర గ్రామ పాలన చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. పంచాయతీ రాజ్ చట్టం-2018ను ఆధారంగా చేసుకుని 292 పేజీలతో తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ (TGIRD) రూపొందించిన ఈ గ్రంథం, గ్రామ స్థాయిలో పాలన ఎలా జరగాలి అనే విషయానికి స్పష్టమైన మార్గదర్శకంగా నిలవనుంది.గ్రామ పంచాయతీలే ప్రజాస్వామ్యానికి పునాది అనే భావనకు ఈ కరదీపిక రూపకల్పన సాక్ష్యంగా నిలుస్తోంది. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తమ బాధ్యతలు ఏంటి? నిధుల వినియోగంలో పాటించాల్సిన నియమాలు ఏమిటి? అభివృద్ధి పనుల ప్రణాళిక, అమలు, పర్యవేక్షణ ఎలా జరగాలి? పారదర్శకత, జవాబుదారీతనం ఎలా సాధించాలి? వంటి అంశాలను చట్టబద్ధంగా, సరళమైన భాషలో ఈ పుస్తకం వివరిస్తుంది. గతంలో అవగాహన లోపం వల్ల అనేక గ్రామాల్లో పాలనాపరమైన అయోమయాలు, వివాదాలు తలెత్తిన సందర్భాలు ఉన్నాయి. వాటికి చెక్ పెట్టే సాధనగా ఈ కరదీపిక ఉపయోగపడనుంది.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరి, మహమ్మద్ అజారుద్దీన్‌తో పాటు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొనడం ఈ కార్యక్రమ ప్రాధాన్యతను చాటింది. ప్రభుత్వం ఈ కరదీపికను రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధికి అందించాలని నిర్ణయించడం విశేషం.

విశ్లేషణ: ఈ కరదీపిక ప్రభావం కేవలం ఒక పుస్తకంగా పరిమితం కాదు. ఇది గ్రామ పాలనలో ఒక రిఫరెన్స్ మాన్యువల్లా మారనుంది. ప్రజా ప్రతినిధులు చట్ట పరిధిలో పనిచేయడానికి, అధికారులపై పూర్తిగా ఆధారపడకుండా స్వయంగా నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగడానికి ఇది దోహదం చేస్తుంది. ముఖ్యంగా అభివృద్ధి నిధుల సద్వినియోగం, పథకాల అమలు, గ్రామసభల నిర్వహణలో ఏకరూపత తీసుకురావడంలో ఈ కరదీపిక కీలక పాత్ర పోషించనుంది. అలాగే అవినీతి ఆరోపణలు, పరిపాలనా లోపాలు తగ్గే అవకాశం కూడా ఉంది. గ్రామ స్థాయిలో పాలన బలపడితేనే రాష్ట్ర అభివృద్ధి వేగవంతమవుతుందన్న దృక్పథానికి ఈ చర్య అద్దం పడుతోంది. ప్రజల నమ్మకాన్ని తిరిగి బలపరిచేలా, ప్రజా ప్రతినిధులను చట్టపరంగా మరింత శక్తివంతులుగా చేసేలా రూపొందిన ఈ 'కరదీపిక' తెలంగాణ గ్రామ పాలనకు ఒక వెలుగుదారి – నిజంగా పేరుకు తగ్గ కరదీపిక.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు హకీంపేట్‌లో ఘన వీడ్కోలు

## హకీంపేట్ ఎయిర్‌పోర్ట్‌లో సీఎం-గవర్నర్‌లతో కలిసి పలువురు ప్రముఖులు హాజరు





సందేశం టైమ్స్ హైద్రాబాద్ : శీతాకాల విడిది ముగించుకొని తిరుగు ప్రయాణమైన గౌరవ భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారికి హకీంపేట్ ఎయిర్‌పోర్ట్‌లో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారితో కలిసి ముఖ్యమంత్రి గారు రాష్ట్రపతి గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి గారు, మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారు, ప్రభుత్వ సలహాదారు శ్రీ హర్కర వేణుగోపాల్ రావు గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణా రావు గారు సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొని రాష్ట్రపతి గారికి వీడ్కోలు పలికారు.



# అమరావతిలో వరద నియంత్రణకు మరో కీలక అడుగు: రూ.444 కోట్ల లిఫ్ట్ ప్రాజెక్టుకు CRDA ఆమోదం

(సందేశం టైమ్స్ – జాతీయ దినపత్రిక): అమరావతి రాజధానిలో వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రూ.444 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వరదనీటి ఎత్తిపోతల (లిఫ్ట్) ప్రాజెక్టుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (CRDA) ఆమోదం తెలిపింది. వర్షాకాలంలో కృష్ణా నది పరివాహక ప్రాంతాలు, రాజధాని పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో నిలిచిపోయే వరదనీటిని వేగంగా బయటకు పంపే లక్ష్యంతో ఈ లిఫ్ట్ ప్రాజెక్టును రూపకల్పన చేశారు. అమరావతి నగర అభివృద్ధి పనులకు వరదలు ఆటంకం కలగకుండా, ప్రజల భద్రతకు భరోసా కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఆధునిక సాంకేతికతతో భారీ సామర్థ్యంతో ఈ లిఫ్ట్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# రూ.20 కోట్ల బంగారం డిపాజిట్ మోసం: ఇద్దరు సీనియర్ తెలంగాణ బీజేపీ నేతలపై CCS కేసు నమోదు



## రోజువారీ లాభాల పేరుతో పెట్టుబడిదారుల మోసం ఆరోపణలు





సందేశం టైమ్స్ – జాతీయ దినపత్రిక): రూ.20 కోట్లకు పైగా బంగారం డిపాజిట్ పేరుతో పెట్టుబడిదారులను మోసం చేసిన కేసులో ఇద్దరు సీనియర్ తెలంగాణ బీజేపీ నాయకులపై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఉప్పల్‌లోని సిరి గోల్డ్ మర్చంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ప్రైవేట్ కంపెనీలో భాగస్వాములుగా ఉన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోసంపూడి రవీంద్ర, బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఈ కేసులో ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. పెట్టుబడి పెడితే రోజువారీ లాభాలు ఇస్తామని నమ్మించి వేలాది మంది పెట్టుబడిదారుల నుంచి సుమారు రూ.20 కోట్ల వరకు వసూలు చేసిన సంస్థ ప్రమోటర్లు, చెప్పినట్లుగా లాభాలు చెల్లించకపోవడంతో పాటు అసలు పెట్టుబడులను కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సీసీఎస్ పోలీసులు, BNS సెక్షన్ 316(2), 318(4) కింద కేసులు నమోదు చేయగా, సంస్థ యాజమాన్యంతో పాటు సీనియర్ బీజేపీ నేతలపై BNS సెక్షన్ 3(5) కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ ఘటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. బంగారం పెట్టుబడి పేరుతో జరిగిన ఈ భారీ మోసంపై లోతైన విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సిరి గోల్డ్ మర్చంట్స్ సంస్థ కార్యకలాపాలు, నిధుల లావాదేవీలపై పోలీసులు విస్తృత స్థాయిలో దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

## ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారమే లక్ష్యం: సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

వార్త (సందేశం టైమ్స్ – సంగారెడ్డి జిల్లా ప్రతినిధి | 22 డిసెంబర్):
ప్రజా సమస్యలకు వేగంగా, పారదర్శకంగా పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి / గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఎస్పీ స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను ప్రత్యక్షంగా విన్నారు. ఫిర్యాదులకు కారణమైన అంశాలపై సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్న ఎస్పీ, ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరిస్తూ, బాధితులకు పూర్తి భరోసా కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలకు పరిష్కారం లభించని సందర్భాల్లో ఎలాంటి ఒత్తిళ్లకు లేదా ప్రలోభాలకు లోనుకాకుండా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వార్త కొటేషన్: “ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి బాధితులకు పూర్తి భరోసా కల్పించాలి” – జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

## మరవెల్లిలో నూతన సర్పంచ్, వార్డు సభ్యుల ఘన ప్రమాణ స్వీకారం





సందేశం టైమ్స్ – సంగారెడ్డి జిల్లా ప్రతినిధి | 22 డిసెంబర్): సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల పరిధిలోని మరవెల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చిన్నపట్ల మల్లేశ్వరమ్మ, ఉపసర్పంచ్‌తో పాటు పది మంది వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ఎం.పి.ఓ ఖాజా మైనొద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ప్రమాణం చేసిన సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నపట్ల మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారంతో అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివశరణ్, పరమేశ్వర్ పటేల్, రాజు పటేల్, మాజీ ఉపసర్పంచ్ బస్వరాజ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయి పహాడ్ నూతన సర్పంచ్ మేతరి లక్ష్మి రాజు ప్రమాణ స్వీకారం




రెండో విడత ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకారం

సంగారెడ్డి | ఆందోల్ — రిపోర్టర్ మల్లేష్ గౌడ్


సందేశం టైమ్స్ అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 22 సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని రాయి పహాడ్ గ్రామంలో రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మేతరి లక్ష్మి రాజు, ఉపసర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సెక్రటరీ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేతరి లక్ష్మి రాజు మాట్లాడుతూ,

“గ్రామాభివృద్ధే నా ప్రధాన ధ్యేయం. పార్టీలకు అతీతంగా రాయి పహాడ్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాను. గ్రామ అభివృద్ధికి యువత, గ్రామ పెద్దలు అందరూ సహకరించాలి” అని పిలుపునిచ్చారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పాలకవర్గం పార్టీల భేదం లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని గ్రామ పెద్దలు, యువకులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## బోరంచ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 22డిసెంబర్ సంగారెడ్డి జిల్లా మనూర్ మండల్ బోరంచ గ్రామం లో ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా సోమవారం మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు రామానుజం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ స్వామి, పాఠశాల ఉపాధ్యాయులు బృందం, పాఠశాల గణిత శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయులు మహేష్ కుమార్,నర్సప్ప వారికి శాలువాతో సన్మానించడం జరిగింది.అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ స్వామి, పాఠశాల ఉపాధ్యాయులు బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## సాయిపేటలో నూతన సర్పంచ్ ఆలూరి సంతోష ప్రమాణ స్వీకారం

సందేశం టైమ్స్ :సంగారెడ్డి నియోజకవర్గం ప్రతినిధి 22డిసెంబర్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల పరిధిలోని సాయిపేట గ్రామంలో రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఆలూరి సంతోష, ఉపసర్పంచ్ సామల మీనా, ఎనిమిది మంది వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సెక్రటరీ ప్రదీప్ రెడ్డి సమక్షంలో సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆలూరి సంతోష మాట్లాడుతూ గ్రామాభివృద్ధే ధ్యేయంగా పార్టీలకు అతీతంగా సాయిపేటను ప్రగతి పథంలో నడిపిస్తానని, గ్రామ అభివృద్ధికి యువత, గ్రామ పెద్దలు సహకరించాలని కోరారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పాలకవర్గం పార్టీల భేదం లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోర్పోల్ విజయ-విష్ణు, నడిపి శ్రీలత, జొన్నాడ నాగరాజు, బోడ శ్రీరాములు, దాడవై మందాకిని, సత్కుల గోపాల్, కార్చెల్ల శేఖర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆలూరి వీరన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోర్పోల్ విష్ణు, ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు ఆలూరి శ్రీశైలం, మాజీ సర్పంచ్ ఎక్కెలి గోపాల్, ఏంటూరి విజయ్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## పెద్దరెడ్డిపేటలో నూతన సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

### పుల్కల్ మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అనసూజ-లింగం





సందేశం టైమ్స్:అందోల్ నియోజకవర్గ ప్రతినిధి 22డిసెంబర్ సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని పెద్దరెడ్డిపేట గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కుమ్మరి అనసూజ -లింగం తో పాటు పది మంది వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం పంచాయతీ సెక్రటరీ సుమన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కుమ్మరి అనసూజ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిని అద్భుతమైన రీతిలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేసి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ లేకుండా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ప్రమాణం చేసిన సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలు, స్వీట్లతో సన్మానించగా, సర్పంచ్ అనసూజ ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారంతో అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు పుల్లయ్య, సుభాష్ చందర్, మూల మల్లేశం, పట్నం అశోక్, లక్ష్మయ్య, ఎర్ర మల్లేశంతో పాటు గ్రామ ప్రజలు, గ్రామ యూవకులు, తదితరులు పాల్గొన్నారు

## ఉసిరికపల్లిలో నూతన సర్పంచ్ బాధ్యతల స్వీకరణ



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 22డిసెంబర్ , సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల కేంద్రంలోని ఉసిరికపల్లి గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌గా సిర్గాపురం శ్రీకాంత్ రెడ్డి సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సెక్రటరీ శేఖర్ చేతుల మీదుగా ఘనంగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసిన గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి నిధిని సమర్థవంతంగా వినియోగించి ఏ చిన్న సమస్య వచ్చినా దగ్గరుండి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. యువకుడిగా ఈ అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు మన్నె శ్రీకాంత్, మాదిగ మోహన్ దేవదాసు, మాదిగ మల్లయ్య, నరసమ్మ, లక్ష్మి, స్వప్నల ప్రమాణ స్వీకారం చేయగా, మాజీ ఎంపీటీసీలు నర్సింలు, ఈశ్వరయ్య, శివయ్య, మునిగే శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



## సాయిపేట 3వ వార్డు మెంబర్‌గా కోర్పోల్ విజయ-విష్ణు ప్రమాణ స్వీకారం

(సందేశం టైమ్స్): సంగారెడ్డినియోజకవర్గ ప్రతినిధి 22డిసెంబర్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల పరిధిలోని సాయిపేట గ్రామంలో 3వ వార్డు మెంబర్‌గా కోర్పోల్ విజయ-విష్ణు సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యధిక మెజారిటీతో గెలిపించిన వార్డు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వార్డును ఆధునిక కాలనీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని, ప్రజలకు ఎదురయ్యే ప్రతి సమస్యను సామరస్యంగా, సకాలంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తమపై ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయమని స్పష్టం చేశారు.

# ఓటర్ జాబితా పకడ్బందీగా సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

## ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పారదర్శకంగా అమలు చేసి తప్పులేని ఓటర్ జాబితా సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం








సూర్యాపేట, డిసెంబర్ 22 (సందేశం టైమ్స్): ఎస్.ఐ.ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించి, తప్పులేని ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సూర్యాపేట కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ.ఆర్ నిర్వహణ, ప్రిపరేటరీ కార్యాచరణ పురోగతిపై సీఈఓ సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో లింగం, పేరు, ఫోటో వంటి సవరణలతో పాటు 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారి జాబితా, 40 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారి జాబితాను ప్రత్యేకంగా సిద్ధం చేయాలని సూచించారు. గతంలో 2002లో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ నిర్వహించారని, 2025 ఎస్.ఎస్.ఆర్ జాబితాలో 40 ఏళ్లు దాటిన ఓటర్లను 2002 ఎస్.ఐ.ఆర్ డేటాతో బూత్ స్థాయిలో మ్యాపింగ్ చేసి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఎస్.ఐ.ఆర్ ప్రారంభానికి ముందే ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటాను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటాతో సరిపోల్చి పరిశీలించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, ఆర్డీఓలు సూర్యనారాయణ, వేణు మాధవ్, శ్రీనివాసులు, తహసీల్దార్ కృష్ణయ్య, ఎలక్షన్ డీటీ వేణు తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. — జారీ చేసిన వారు: జిల్లా పౌరసంబంధాల అధికారి, సూర్యాపేట

## బోరంచ గ్రామ కొత్త సర్పంచ్, ఉపసర్పంచ్ ప్రమాణ స్వీకారం



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22, సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో సోమవారం కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సర్పంచ్‌గా పంచగామ బీరప్ప, ఉపసర్పంచ్‌గా మొల్ల కరిమ్ మరియు 10 వార్డు సభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. సర్పంచ్ పంచగామ బీరప్ప ఈ సందర్భంగా పేర్కొన్నారు, "అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయిస్తాము. ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తాము". అయితే, ఉపసర్పంచ్ మొల్ల కరిమ్ కూడా గ్రామ అభివృద్ధిలో ప్రజలతో కలసి పని చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు, యువత, యువకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మంతుర్ నూతన సర్పంచ్ చాకలి కనకదుర్గ క్రిష్ణ ప్రమాణ స్వీకారం



సందేశం టైమ్స్ అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 22 సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని మంతుర్ గ్రామంలో రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చాకలి కనకదుర్గ, ఉపసర్పంచ్ మన్నే నర్సిములు తో పాటు వార్డు సభ్యులు సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సెక్రటరీ వినేయ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ చాకలి కనకదుర్గ క్రిష్ణ మాట్లాడుతూ,"గ్రామాభివృద్ధే నా ప్రధాన ధ్యేయం. పార్టీలకు అతీతంగా మంతూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాను. గ్రామ అభివృద్ధికి యువత, గ్రామ పెద్దలు అందరూ సహకరించాలి" అని పిలుపునిచ్చారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పాలకవర్గం పార్టీల భేదం లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని గ్రామ పెద్దలు, యువకులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## దరఖాస్తు పల్లి నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ఘన ప్రమాణ స్వీకారం

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 22డిసెంబర్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలంలోని దరఖాస్తు పల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కాలాలి సురేఖతో పాటు 8 మంది వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వర్తించారు. సర్పంచ్ కాలాలి సురేఖ మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధిని అద్భుతమైన రీతిలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరం కలిసికట్టుగా పనిచేసి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ లేకుండా ముందుకు సాగాలి." అనంతరం, నూతనంగా ప్రమాణం చేసిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ కాలాలి సురేఖ సత్యగౌడ్ హామీగా చెప్పారు, ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారంతో అంకితభావంతో పనిచేస్తాను." కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## సైబర్ నేరాలకు "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్": గీతం విశ్వవిద్యాలయంలో అవగాహన కార్యక్రమం

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 22డిసెంబర్ తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బీ) సహకారంతో, సంగారెడ్డి జిల్లా రుద్రారం గీతం విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ హర్షవర్ధన్ ఐపీఎస్ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు, ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ 6 వారాల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సైబర్ నేరాల గురించి అవగాహన పెంచడం జరుగుతోంది. వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాల పరిణామాలు, నేరస్థులు ఉపయోగించే మోసపూరిత పద్ధతులను విద్యార్థులకు వివరించటం అవసరం." హర్షవర్ధన్ తెలిపారు, "సైబర్ మోసగాళ్లు సంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, మొబైల్ ఫోన్లలో హానికరమైన సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ చేయడం ద్వారా బ్లాక్ మెయిల్, డేటా దుర్వినియోగం, దోపిడీ వంటి పరిణామాలను కలిగించవచ్చు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ (తెలంగాణాలో నిషేధించబడింది), చాటింగ్ వంటి కార్యకలాపాల్లో అప్రమత్తంగా ఉండాలి."ఆత్మీయ అతిథిగా హాజరైన సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ మాట్లాడుతూ, "తప్పుడు మార్గంలో డబ్బులు సంపాదించడానికి సైబర్ నేరగాళ్లు అమాయకులను లక్ష్యంగా చేసుకుంటారు. OTP ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, హానికరమైన APK ఫైళ్లు, నకిలీ సోషల్ మీడియా ప్రొఫైళ్లు వంటి రకాల మోసాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలి. సైబర్ మోసానికి గురి అయితే వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలి." కార్యక్రమంలో సైబర్ క్రైమ్ నోడల్ అధికారి డీఎస్పీ కే.వీ. సూర్యప్రకాశ్, బీటెక్ తొలి ఏడాది సమన్వయకర్త ప్రొఫెసర్ పి. త్రినాథరావు, సంగారెడ్డి అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, పటాన్ చెర్వు ఇన్స్పెక్టర్ వినాయక్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రవి, ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.




## బిజిలిపూర్‌లో టీఆర్ఎస్ నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ ప్రమాణ స్వీకారం







సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 22 డిసెంబర్ సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలంలోని బిజిలిపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన టీఆర్ఎస్ సర్పంచ్ చక్రాల నాగమణి-నర్సింలు మరియు ఉపసర్పంచ్ లింగన్నగారి శోభ-మచ్చేందర్ మరియు వార్డు సభ్యులకు సోమవారం గ్రామ సెక్రటరీ ఆధ్వర్యంలో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ సదానందం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ చక్రాల నాగమణి మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే మా ప్రధాన లక్ష్యం. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి రూపాయి నిధిని ప్రజల ప్రయోజనాల కోసం నిజాయితీగా వినియోగిస్తాము. గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా మా వెన్నంటే ఉండి పరిష్కరిస్తాము. ప్రజల సహకారంతో బిజిలిపూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తాము." ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పద్మారావు, వట్టిపల్లి మండల మైనారిటీ నాయకుడు షాపొద్దీన్, టీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లేశం, మొగులయ్య, యాదయ్య, నందు, జగదీష్, మచేందర్, మల్లయ్య తదితరులు, గ్రామ టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్వట్ల గ్రామ సర్పంచ్‌గా రాణి మైపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 22డిసెంబర్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల పరిధిలోని పల్వట్ల గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రాణి మైపాల్ రెడ్డి ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ సెక్రటరీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటుఉప సర్పంచ్ వార్డు సభ్యులకు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. సర్పంచ్ రాణి మైపాల్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రజల రుణం తీర్చేందుకు అంకితభావంతో పనిచేస్తూ పల్వట్ల గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాను." అనంతరం వీరారెడ్డి పటేల్ మాట్లాడుతూ, యువతకు అవకాశాలు కల్పిస్తూ, అందరం కలిసికట్టుగా పనిచేసి గ్రామ అభివృద్ధిని ముందుండి నడిపిస్తాము." కార్యక్రమంలో అడికే శ్రీనివాస్, రాజప్ప, రేగోటి ఈరన్న, ప్రణీత్ కుమార్, రాజేంద్ర రెడ్డి, వాసిమ్ ఖాన్, రవి, బాణాపురం నాగరాజు, శీను పటేల్, సందీప్, రాజు, యాదప్ప తదితరులు, అలాగే కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌ను ఘనంగా సన్మానించారు



## పల్లె ప్రగతికి పునాది మీరే.. ఆరోగ్య గ్రామాలుగా తీర్చిదిద్దండి నూతన సర్పంచులు, వార్డు సభ్యులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ శుభాకాంక్షలు

సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 22 రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఎన్నికై, నేడు ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ పంచాయతీలే అత్యంత కీలకమైనవని, మహాత్మా గాంధీ కలలు కన్న 'గ్రామ స్వరాజ్యం' సాకారం కావడంలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో అమూల్యమని మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఆరోగ్య గ్రామాలుగా తీర్చిదిద్దండి గ్రామాల్లో ప్రజారోగ్య పరిరక్షణ బాధ్యత స్థానిక పాలకవర్గాలదేనని మంత్రి గుర్తుచేశారు. "మీ పదవీ కాలంలో గ్రామాల రోడ్లు, పరిశుభ్రత, పారిశుధ్యం (Sanitation), స్వచ్ఛమైన తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. తద్వారా సీజనల్ వ్యాధులను అరికట్టి, 'ఆరోగ్య తెలంగాణ' సాధనలో మీ వంతు సహకారం అందించాలి" అని మంత్రి కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా చూడాలని మంత్రి సూచించారు. దేశానికి తెలంగాణ పల్లెలు ఆదర్శ, ఆరోగ్య గ్రామాలుగా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు.

## జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో 1044 కేసుల పరిష్కారం సైబర్ నేరాల్లో కోల్పోయిన రూ.45.41 లక్షలు బాధితులకు తిరిగి అందేలా ఆదేశాలు






సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 22డిసెంబర్ సంగారెడ్డి జిల్లా లో జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో భాగంగా సంగారెడ్డి జిల్లావ్యాప్తంగా మొత్తం 1044 కేసులు పరిష్కారం అయ్యాయి. వీటిలో 56 సైబర్ నేర కేసులకు సంబంధించిన రూ.45.41 లక్షల మొత్తాన్ని బాధితులకు తిరిగి అందించేందుకు కోర్టు అనుమతి లభించింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ "జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన, రాజీ కుదిరే అవకాశం ఉన్న మరియు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 406 ఐపిసి కేసుల్లో ఇరు వర్గాల మధ్య రాజీ కుదిరింది. అలాగే **ఇ-పెట్టి 41, డీడీ 597 కేసుల్లో అడ్మిషన్‌లు, జరిమానాలు విధించడం జరిగింది" అని తెలిపారు.లోక్‌అదాలత్ ప్రాధాన్యతను వివరిస్తూ ఎస్పీ మాట్లాడుతూ, క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకునేందుకు లోక్‌అదాలత్ ఒక మంచి అవకాశం. అనవసర గొడవలకు దూరంగా ఉండాలి. రాజీ మార్గమే రాజమార్గం. రాజీ కుదిరే అవకాశం ఉన్న ప్రతి కేసులో ఇరు వర్గాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు.అలాగే సంగారెడ్డి జిల్లా పరిధిలో నమోదైన సైబర్ నేరాలకు సంబంధించి, 56 సైబర్ క్రైమ్ కేసుల్లో నేరగాళ్ల చేతిలో కోల్పోయిన రూ.45.41 లక్షల మొత్తాన్ని బాధితులకు తిరిగి ఇప్పించేందుకు కోర్టు అనుమతి పొందడం జరిగింది" అని తెలిపారు. జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను విజయవంతం చేసిన వర్టికల్ డీఎస్పీ సురేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రమేష్, D4C డీఎస్పీ/ఇన్స్పెక్టర్ రవి, లైజనింగ్ అధికారి సత్యనారాయణ (ఎస్ఐ), కోర్ట్ డ్యూటీ సిబ్బంది, సైబర్ సెల్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.




## పోలవరం ప్రాజెక్టుకు అమరజీవి పొట్టి శ్రీరాములు గారి పేరు: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచన

(సందేశం టైమ్స్ - జాతీయ, సాంఘిక వార్తలు):హైదరాబాద్: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల అమరజీవి పొట్టి శ్రీరాములు గారికి తగిన గుర్తింపు ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నారని, పోలవరం ప్రాజెక్టుకు ఆయన పేరును పెట్టడం సరిగ్గా చేయాల్సినదని తెలిపారు. ప్రజల సంకల్పానికి, జాతీయాభిమానికి ప్రతీకగా, పొట్టి శ్రీరాములు గారి జీవితాన్ని మరియు సేవలను గుర్తు చేసుకోవడానికి ఇది అవసరమని ఆయన వ్యాఖ్యానించారు.పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, "పొట్టి శ్రీరాములు గారి త్యాగం భారతదేశ ప్రజలకు స్ఫూర్తి. పోలవరం వంటి ప్రాజెక్టు కోసం ఆయన నామకరణం ఒక ఘన గుర్తింపు అవుతుంది" అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం, ప్రజలలో patriotism మరియు జాతీయ చైతన్యాన్ని పెంపొందించడంలో సహకరిస్తుందని ఆయన చెప్పారు.ఈ సందర్భంలో రాజకీయ వర్గాలు, స్థానిక నాయకులు, ప్రజాసంఘాలు ఈ నిర్ణయానికి గౌరవం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు అమరజీవి పేరు ఇవ్వడం ద్వారా ప్రాజెక్ట్ యొక్క ప్రాధాన్యతను మరియు సామాజిక విలువను మరింత గుర్తింపు కల్పించవచ్చని వారు అభిప్రాయపడ్డారు.పోలవరం ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల కోసం ప్రధాన నీటి, విద్యుత్ సరఫరా వనరుగా, దేశాభివృద్ధిలో కీలకంగా నిలుస్తోంది. అమరజీవి పొట్టి శ్రీరాములు గారి పేరుతో ప్రాజెక్టు గుర్తింపు ఇవ్వడం ద్వారా, ఈ ప్రాజెక్ట్ కు సాంఘిక, చారిత్రక ప్రాధాన్యత కూడా వస్తుందని అధికారులు పేర్కొన్నారు.

## కొత్త సంవత్సరంలో 5 రాశుల వారికి విజయం: 2026లో రిస్క్ తీస్తే లాభం – జాతక సూచనలు




(సందేశం టైమ్స్ - లైఫ్ స్టైల్):కొత్త సంవత్సరంగా 2026 కు అడుగు పెట్టిన ఈ సమయంలో కొన్ని రాశుల వలె వ్యక్తులు సాహసపూర్వక నిర్ణయాలు తీసుకుంటే విజయం, వృద్ధి అవకాశాలు అధికంగా ఉంటాయని జ్యోతిష శాస్త్ర సూచన చేస్తున్నది. ఈ సూచన వివిధ గ్రహ సంచారాల బలంతో పాటు శని, గురువు వంటి గ్రహాల అనుకూల మార్పులపై ఆధారపడి ఉందని టీవీ9 తెలుగు డిజిటల్ డెస్క్ నివేదించింది. అందులో ముఖ్యంగా ఈ 5 రాశులు కొత్త సంవత్సరంలో అధిక లాభాలు, పెద్ద అవకాశాలు, లక్ష్య సాధన అవకాశాలు పొందే అవకాశం ఉన్నట్లు సూచించబడుతున్నాయి:

📌 మేషం (Aries) – పట్టుదలతో ప్రయత్నిస్తే ఉద్యోగాలు, వ్యాపారాల్లో విజయం సాధిస్తారు; పెట్టుబడులు పెట్టితే లాభాలు వస్తాయని భావిస్తున్నారు.

📌 సింహం (Leo) – ఇప్పటికీ శని ప్రభావంలో ఉన్నా, గురువు అనుకూలం కావడంతో ఎంత రిస్క్ తీసినా ఫలితం ఆశించినదానికంటే ఎక్కువగా వస్తుంది.

📌 తుల (Libra) – ఆదాయ ప్రయత్నాల్లో శ్రమకుండానే ఫలితాలు వస్తాయని, వ్యాపారాలు, పరీక్షల్లో విజయం సాధిస్తారని నిర్ధారిస్తున్నారు.

📌 వృశ్చికం (Scorpio) – వ్యూహ రచనా సామర్థ్యంతో ఎటువంటి సవాలునైనా ఎదుర్కొనే శక్తి; లక్ష్యాలు నెరవేరే అవకాశాలు అధికం.

📌 ధనుస్సు (Sagittarius) – ధైర్యంతో ముందుకు వెళ్ళితే ఆర్థిక ఒప్పందాలు, వ్యాపార అవకాశాలు తోడుగా ఉంటాయి.

జ్యోతిష శాస్త్రం ప్రకారం, ఈ రాశులకు గాఢమైన శ్రమ, ప్రయత్నం ఉంటే కొత్త సంవత్సరంలో జీవితం మరింత ఉన్నత స్థాయికి చేరే అవకాశాలు ఎక్కువగా ఎదురవుతాయనీ విశ్లేషకులు పేర్కొన్నారు.

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ-మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.